

సిద్దిపేట టౌన్ : హరీశ్‌రావు రోడ్‌షోకు మద్దతు తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



సిద్దిపేట రూరల్ :మాచాపూర్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ బాలయ్య

# బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి

- జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్
- మంత్రి హరీశ్‌రావు రోడ్ షోలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ టీఎస్
- సీఎం కేసీఆర్‌కే సంపూర్ణ మద్దతు

సిద్దిపేట టౌన్, నవంబర్ 28 : బీఆర్ఎస్సే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని.. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేటలో మంగళవారం జరిగిన మంత్రి హరీశ్‌రావు రోడ్ షోలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు శివరాజ్, రాజేందర్, ఎల్లం, రాజేందర్, ఎల్లం, సామెల్, పోచయ్య, దుర్గయ్య, రాజనర్సు, పరశురాములు, నర్సింహులు పాల్గొన్నారు.

**హరీశ్‌రావుకు యువ వర్తక సంఘం మద్దతు**

హరీశ్‌రావుకు సిద్దిపేట యువ వర్తక సంఘం మంగళవారం మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు అయిత రత్నాకర్ మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గాన్ని మంత్రి దేశంలో ఆదర్శంగా తీర్చిదిద్దారని ఆయన వెంటే మేముంటామన్నారు.



సిద్దిపేట రూరల్ : సిద్దిపేటకు బైక్‌లపై వెళ్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

**రోడ్ షోకు తరలిన కార్యకర్తలు**

సిద్దిపేట రూరల్, నవంబర్ 28 : సిద్దిపేట పట్టణంలో మంగళవారం జరిగిన హరీశ్‌రావు రోడ్ షోకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా బైక్‌లపై తరలివెళ్లారు. ముస్తాబాద్–సిద్దిపేట రోడ్డు బైక్‌లతో కిక్కిరిసిపోయింది. ప్రధాన రోడ్డు గులాబీమయం అయింది. జై కేసీఆర్.. జై హరీశ్‌రావు.. జై బీఆర్ఎస్ నినాదాలు హోరెత్తించాయి.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

**-కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్**



సిద్దిపేట అర్బన్, నవంబర్ 28 : జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో జరిగే శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని హుస్నాబాద్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల పరిధిలో మొత్తం 1,151 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇందులో గజ్వేల్‌లో 321, హుస్నాబాద్‌లో 304, సిద్దిపేటలో 273, దుబ్బాకలో 253 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 9,48,664 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం 1,151 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,151 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 2,302 మంది అదర్ ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహిస్తారని తెలిపారు. అదనంగా 817 మంది రిజర్వ్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఎన్నికల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా 1400 మంది జిల్లా పోలీస్ సిబ్బంది, 10 కంపెనీలకు చెందిన సుమారు 1000 మంది పారా మిలటరీ సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే సీ–విజల్ యాప్ ద్వారా కానీ, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారాఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డిసెంబర్ 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలు కూడా మూసివేసినట్లు తెలిపారు.

**రూ.2.50 కోట్ల నగదు పట్టివేత**

జిల్లాలో రూ.2.5 కోట్ల నగదు పట్టుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. రూ.3.7 కోట్ల విలువైన 2.8 లక్షల లీటర్ల మద్యం, 13 కిలోల వెండి, 300 కిలోల గంజాయిని సీజ్ చేశామన్నారు. విద్యాసంస్థలు, ఇతర కార్యాలయాలకు రెండు రోజులు సెలవు ఇవ్వాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ ఎన్నికల రోజు అందరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాలు, కర్మాగారాలు, ఫ్యాక్టరీలు అన్నింటికీ వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎంసీసీ ద్వారా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు వివిధ రాజకీయ పార్టీలపై 29 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజలు నిర్భయంగా వారికి నచ్చిన వారికి ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు.

# పోలింగ్‌కు పటిష్ట బందోబస్తు

- అధునాతన సాంకేతికతతో ఎన్నికల నిర్వహణ
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలతో బందోబస్తు
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత



అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న సీపీ శ్వేత

సిద్దిపేట అర్బన్, నవంబర్ 28 : అసెంబ్లీ ఎన్నికలకు బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీపీ శ్వేత తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రూట్ మొబైల్ అధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులు, పోలింగ్ కేంద్రం సిబ్బంది, పోలీస్ అధికారులకు పటిష్టమైన బందోబస్తు, ఈవీఎం, వీవీ ప్యాట్ రక్షణ బాధ్యతపై ఆమె దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 1,009 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 278 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 731సాధారణ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణ గురించి 103 మొబైల్ పార్టీలు, 26 క్యూఆర్‌టీ, 6 స్ట్రైకింగ్ ఫోర్స్, 4 స్పెషల్ సైక్లింగ్ ఫోర్స్ నియమించినట్లు తెలిపారు. సమస్యాత్మకమైన పోలింగ్ బూత్‌ల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి వెబ్ కాస్టింగ్ చేయడం జరిగిందన్నారు. నిఘా గురించి ప్రతి పోలింగ్ కేంద్రాన్ని జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగిందన్నారు.

**2,632 మందితో బందోబస్తు..**

సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో మొత్తం 2,632 మంది అధికారులు, సిబ్బందితో ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సరిహద్దు పోలీస్ స్టేషన్ల పరిధిలో 12 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు, చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్‌లు 26, 12 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీడియో సర్వైలెన్స్ టీమ్‌లు నియోజకవర్గానికి ఒకటి చొప్పున నాలుగు టీమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు..**

ఎన్నికల సందర్భంగా జిల్లా పరిధిలో గ్రామాలు, పట్టణాలు, మండలాలు, పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మంగళవారం సాయంత్రం 5 నుంచి డిసెంబర్ 1వ తేదీ సాయంత్రం 5 వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ శ్వేత తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950కు ఫోన్ చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళి ఎవరైనా ఉల్లంఘిస్తే, ఎన్నికల సమయంలో ఏ చిన్న ఘటన జరిగినా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667306 లేదా డయల్ 100కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన సీ–విజిల్ యాప్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు ఓటు వేయమని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఫొటోలు, వీడియోలు తీసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని సూచించారు.

# బీఆర్ఎస్‌కే సంపూర్ణ మద్దతు

**-రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు**



మాట్లాడుతున్న రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు

సిద్దిపేట కమాన్, నవంబర్ 28 : రాష్ట్రంలోని మాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్న బీఆర్ఎస్‌కే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం సిద్దిపేటలో రాష్ట్ర మాల సంఘం జేఏసీ రాష్ట్ర చైర్మన్ చెరుకు రాంచందర్, రాష్ట్ర కన్వీనర్ నల్లాల కనకరాజు, రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ రావు అంజయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్నివర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్‌లో నిర్మించారన్నారు. రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం శుభసూచకమన్నారు. అనేక రకాల సంక్షేమ ఫలాలు అందిస్తున్న బీఆర్ఎస్‌కే పట్టంకట్టాలని కోరారు. రాష్ట్రంలోని మాలలు అందరూ కారుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అనిల్, మాధవరావు, నగేశ్ పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

సిద్దిపేట రూరల్, నవంబర్ 28 : సిద్దిపేట రూరల్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. మంగళవారం మాచాపూర్‌లో జోరుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సిద్దిపేట రూరల్ : ఓటు వేసే విధానాన్ని వివరిస్తున్న మాచాపూర్ బీఆర్ఎస్ నాయకులు



సిద్దిపేట రామాలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ రావాలని పూజలు

సిద్దిపేట కమాన్, నవంబర్ 28 : సిద్దిపేటను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపిన మంత్రి తన్నీరు హరీశ్‌రావు లక్షన్నర మెజార్టీ రావాలని కోరుకుంటూ బీఆర్ఎస్ నాయకులు సిద్దిపేటలోని రామాలయంలో మంగళవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టసుఖాల్లో అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందిస్తున్న హరీశ్‌రావుకు భారీ మెజార్టీ రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్నికల ప్రచారం

సిద్దిపేట, నవంబర్ 24 : అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. సిద్దిపేట నియోజకవర్గంలో అన్ని పార్టీలు మంగళవారం సాయంత్రం వరకు జోరుగా ప్రచారం నిర్వహించాయి. పోలీసులు 144 సెక్షన్ విధించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. చివరి రోజు ప్రచారంలో భాగంగా మంత్రి తన్నీరు హరీశ్‌రావు పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఆయా పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని ఆయా మండలాల్లో నిర్వహించారు. మొత్తం 20 రోజుల పాటు నిర్వహించిన ప్రచారానికి నేటితో తెరపడింది. కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీలు నామమాత్రంగా ప్రచారం నిర్వహించగా, బీఆర్ఎస్ అభ్యర్థి హరీశ్‌రావు తరపున బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించాయి. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పాటు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ వెళ్లి వివరించారు. మొత్తం మీద సిద్దిపేట నియోజకవర్గంలో ఎన్నిక ఏకపక్షంగా మారనున్నది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.